

3

వాతావరణంలో భిన్నమార్పులు

మార్చినెలలో చలితీవ్రత.. మంటలు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -13 శనివారం 8 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts


## పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం



క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామన్న మోదీ

మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్న ప్రధాన మంత్రి

మహిళలు గ్రామీణ ప్రాంతాల ఆత్మగా అభివర్ణించిన నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ,,మార్చి8(జర్నలిస్ట్ వార్త): తమ ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చిందని, అందుకే అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు.అమ్మాయిలు ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తుంటారని, కానీ అబ్బాయిల విషయంలోనూ అలాగే ప్రశ్నించాలని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చి, నిబంధనలు, చట్టాలను మార్చామని నరేంద్ర మోదీ అన్నారు.మిగతాది 2లో...

## కోటి మంది మహిళలకు లక్షకోట్ల రుణం అందిస్తాం

### ఇందిరా మహిళా శక్తి సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్:మార్చి8(జర్నలిస్ట్ వార్త): పదేళ్లుగా రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టిందని, ఇప్పుడు చంద్రగ్రహణం తొలగడంతో తెలంగాణ మహిళలు స్వేచ్ఛగా ఉన్నారని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆడబిడ్డలు రా ణీరుద్రమ, చాకలి ఐలమ్మల స్ఫూర్తితో మహిళా శక్తిని చాటారని, రాష్ట్ర రాజధానిలో ఆడబిడ్డలు తమ ఆత్మగౌరవాన్ని చాటుతున్నారని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపా రు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీదని, సోనియాగాంధీ చట్టసభ ల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారని, ఇప్పటికై నా రాజకీయాల్లో మహిళలు రాణించాలని సిఎం రే వంత్‌రెడ్డి పిలుపునిచ్చారు మిగతాది 2లో...

మహిళా సంఘాలకు..

రైస్ మిల్లులు, గోదాములు

గురుకులాలకు పౌష్టికాహార

సరఫరా బాధ్యత మహిళా సంఘాలకే

ఆడపడుచుల ఆశీర్వాదంతో

చంద్రగ్రహణం తొలగింది

మహిళలజీవితాల్లో కొత్త వెలుగులు

స్వయం సహాయకసంఘాల

సభ్యుల వయోపరిమితి సడలింపు

కనిష్ఠం 18 నుంచి15కు తగ్గించాలి

గరిష్ట వయస్సు 60 నుంచి 65కు పెంచాలి

ఇందిరామహిళా శక్తి మిషన్2025

ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

## హిందీ భాషను బలవంతంగా రుద్దడం లేదు

తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా ఒక్క పార్లమెంటు స్థానం తగ్గదు: రేవంత్ రెడ్డి

వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి కౌంటర్

నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణపై స్టాలిన్, రేవంత్ వ్యాఖ్యలను ఖండించిన కిషన్ రెడ్డి

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామని వ్యాఖ్య

2లో.




## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి

కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలి

రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు వినతి

హైదరాబాద్,మార్చి8(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు. కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మిగతాది 2లో...



## ఎస్ఎల్‌బీసీ వంటి క్లిష్టమైన ప్రమాదం ఎక్కడా జరగలేదు




: ఉత్తమ్ కుమార్ రెడ్డి

చివరి 50 మీటర్లలో సహాయక చర్యలకు ఇబ్బందులు వస్తున్నాయని వెల్లడి

రోబోలతో సహాయక చర్యలు చేపట్టాలని చూస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్:మార్చి8(జర్నలిస్ట్ వార్త): ఇప్పటి వరకు జరిగిన సొరంగ ప్రమాదాల్లో ఎస్ఎల్‌బీసీ ప్రమాదం చాలా క్లిష్టమైందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సొరంగం 14 కిలోమీటర్ల మేర ఉందని, చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. అక్కడ సహాయక చర్యలు చేపడితే రెస్క్యూ ఆపరేషన్ చేసేవారికి కూడా ప్రమాదమేనని ఆయన అన్నారు.ఎస్ఎల్‌బీసీ ప్రమాదస్థలం వద్ద సహాయక చర్యలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చివరి 50 మీటర్లలో రోబోల సహాయంతో సహాయక చర్యలు చేపట్టాలని చూస్తున్నామని తెలిపారు. కేరళ జాగిలాలతో అన్వేషిస్తే ఒకచోట ముగ్గురు ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## వ్యవసాయ మార్కెట్లలో సామాన్యులకు ఇసుక విక్రయం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్:మార్చి8(జర్నలిస్ట్ వార్త): సామాన్యులకు ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్లలోనూ ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. ప్రజాభవన్‌లో రెవెన్యూ రిసోర్స్ మొబైల్‌జేషన్ సబ్ కమిటీ సమావేశం భట్టి అధ్యక్షతన శనివారం జరగగా సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలకు ఉద్దేశించిన ఇసుక, మైన్స్ శాఖలను అత్యంత ప్రాధాన్యత కలిగినవిగా వివరించారు. ఇసుకకు సంబంధించి ఐటీడీఏలతో త్వరగా ఒప్పందం చేసుకోవాలని మంత్రులు సూచించారు. ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఆదాయం ఆర్జించే శాఖల్లో లోపాలు అరికట్టాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధికారులు సాధించాలని మంత్రులు సూచించారు.

## హామీల్లో కోతలు..

### రైతులపై వంచన ఒక్కటే రేవంత్‌కు తెలుసు

మహిళలకు రూ. 2500 ఇస్తానని ఇప్పటికీ అతీగతీ లేదు : హరీశ్‌రావు



2లో.

## కెనాల్ లోకి దూసుకెళ్లిన కారు

### వరగంల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- భర్త, ఇద్దరు చిన్నారులు మృతి
- భార్యను కాపాడిన స్థానికులు
- పర్వతగిరి మండలం కొంకపాక శివారు కెనాల్ వద్ద ఘటన
- మృతులు మేచిరాజుపల్లి గ్రామస్థులు



2లో.

# కోటి మంది మహిళలకు లక్ష కోట్ల రుణాలు అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి)
మహిళా స్వయం సహాయ క సంఘాలను బలోపేతం చేసినప్పుడే రాష్ట్రం ఆర్థికం గా పురోగమిస్తుందని ఆయన తెలిపారు. కోటిమంది మహిళలకు లక్ష కోట్ల రుణం అందిస్తామని సిఎం రేవంత్ తెలిపారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసినప్పుడే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వన్ ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు. టన్నెల్ కూలితే, పంటలు ఎండితే బిఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని, వాళ్ల పైశాచిక ఆనందం కోసం తనను తిడుతున్నారని, ప్రజలకు కష్టం వస్తే ఆదుకోవడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు. మీ అనుభవంతో సూ చన చేయాలని, కానీ, పైశాచిక ఆనందం పొందడం మం చిది కాదని, పైశాచిక ఆనందం పొందేవారు బాగుపడినట్టు చరిత్రలో లేదన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్ర భుత్వ పాఠశాలలు ఉండాలని వాటి నిర్వహణ మహి ళా సంఘాలకు అప్పగించామని ఆయన తెలిపారు. కోటి 30లక్షల జతల స్కూల్ యూనిఫాం కుట్టే పనిని ఆడబిడ్డలకు అప్పగించామని ఆయన పేర్కొన్నారు. మహిళా సంఘాల సమావేశాల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో రూ. 25 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తున్నామన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌లను వారికి అప్పగించామని, ఆర్టీసి బస్సులకు మహిళలను యజమానులను చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసికి అద్దెకు ఇచ్చి మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం సహకరిస్తోం దన్నారు. రాబోయే రోజుల్లో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు మహిళలు యజమానులు కాబోతున్నారని ఆయన తెలిపారు.

సమాజానికి సేవచేయాలని మహిళలకు సిఎం రేవంత్ సూచించారు. మహిళలకు అండగా నిలబడింది ఇందిరమ్మ రాజ్యం కాదా ఒక్కసారి ఆలోచించాలని మహిళలకు సిఎం రేవంత్ పిలుపునిచ్చారు. ఆడబిడ్డల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో మహిళలకు రైస్ మిల్లులు, గోడౌన్స్‌ను నిర్మించే బాధ్యత తాను తీసుకుంటానని, మిల్లుల్లో ధాన్యాన్ని బొక్కుతున్న పందికొక్కులకు, దొంగలకు బుద్ధి చెబుతామని ఆయన పేర్కొన్నారు. మహిళలకు ప్రభుత్వమే స్థలం ఇస్తుందని, రుణాలు ఇస్తుందని, మీరే గోడౌన్స్ నిర్మించుకోవాలని, వ్యాపారవేత్తలుగా మారాలని, మీకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం రేవంత్ పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే బాధ్యత తనదని, ఇందిరా మహిళా శక్తి అంటే ప్రపంచానికే ఆదర్శంగా నిలబడేలా తీర్చి దిద్దుతామని సిఎం రేవంత్ అన్నారు. ఆనాటి ఇందిరమ్మ శక్తి, ఎన్టీఆర్ యుక్తి ఈ నాటి మీ రేవంతన్న స్ఫూర్తితో మీరు ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా మీరు వ్యాపారాల్లో ముందుకెళ్లాలని ఆయన సూచించారు. తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని తాను ప్రయత్నిస్తున్నానని ఆయన తెలిపారు.

రూ.22 వేల 794 కోట్ల 22 లక్షల చెక్కు అందజేత
ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు (2,82,552 సంఘాలు) 22 వేల 794 కోట్ల 22 లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందచేశారు. మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా పథకాల ద్వారా రూ.44 కోట్ల 80 లక్షలను



( రూ.44,80,00,000) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంఘాలకు అందజేశారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే సోలార్ ప్లాంట్స్‌కు వర్చువల్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళాశక్తి మిషన్-2025 పాలసీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

150 ఆర్టీసి అద్దె బస్సులను ప్రారంభించిన సిఎం
సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సమీపంలోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొలివిడతలో 150 ఆర్టీసి అద్దె బస్సులకు సిఎం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అక్కడ మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ ఉత్పత్తుల స్టాళ్లను మంత్రులు సీతక్క, పొన్నం తదితరులతో కలిసి సిఎం రేవంత్ సందర్శించారు. మహిళా పెట్రోల్ బంకుల నమూనాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబోయే సోలార్ ప్లాంట్ల నమూనాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహకులను సిఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకు రూ.15 వేల వ్యాపారం జరుగుతోందని నిర్వాహకులు సిఎంకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పది సంవత్సరాలు పరిపాలన చేసిన బిఆర్ఎస్ ఏరోజు మహిళా అభ్యున్నతి గురించి, డ్వాక్రా సంఘాల అభివృద్ధి గురించి పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి పెద్ద పీట వేశామన్నారు. వడ్డీ లేని రుణాలు ఇచ్చి కంటికి రెప్పలా కాపాడుకున్నామని డిప్యూటీ సిఎం తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభించిన ఐకెపి పథకాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. ఐకెపి, స్వయం సహాయక సంఘాల గురించి మాట్లాడటానికి కూడా అసెంబ్లీలో గత పాలకులు ప్రతిపక్ష పార్టీ నాయకులకు సమయం ఇవ్వకుండా నియంతృత్వంగా వ్యవహారించారన్నారు. పది సంవత్సరాల రాష్ట్ర బడ్జెట్ ఆదాయం, చేసిన ఏడు లక్షల కోట్ల అప్పును పంది కొక్కుల తిన్నారే తప్పా, మహిళల ఆర్థిక సాధికారతకు ఏమి చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఒదిరమ్మ రాజ్యం వస్తే ఆశలు నెరవేరుతాయన్న మహిళల ఆకాంక్షలను ప్రజా ప్రభుత్వ నెరవేరుస్తుందని ఆయన హామీనిచ్చారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకొని ఈ ఏడాది 20వేల కోట్ల రుణాలు వడ్డీ లేకుండా ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయిస్తే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ రూ.20వేల కోట్లు ఇవ్వడం సాధ్యమేనా అంటూ హేళన చేస్తూ నవ్వారని ఆయన వాపోయారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు పందికొక్కుల్లా ప్రభుత్వ ఖజానాను తిన్నారని ఆయన ఆరోపించారు. పది సంవత్సరాల కాలంలో కనీసం రూ.10 వేల కోట్లు కూడా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదని ఆయన అన్నారు. కానీ, రూ.20వేల కోట్ల రుణాలు వడ్డీ లేకుండా ఇస్తామని చెప్పిన ప్రజా ప్రభుత్వం రూ.21 వేల కోట్ల రూపాయలు ఇచ్చిందని, 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వడం అనేది ఆషామాషీ కాదని ఆయన తెలిపారు.

# హిందీ భాషను బలవంతంగా రుద్దడం లేదు

హైదరాబాద్:**మార్చి8(జర్నలిస్ట్ వార్త):** నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినప్పటికీ ఒక్క పార్లమెంటు స్థానం కూడా తగ్గదని స్పష్టం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నియోజకవర్గాల పునర్విభజనపై అసంబద్ధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హిందీ భాషను ఎవరి పైనా బలవంతంగా రుద్దడం లేదని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారం చేయవద్దని హితవు పలికారు.
హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రీజినల్ రింగ్ రోడ్డు గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించినట్లు చెప్పారు. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని ఆయన అన్నారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామని ఆయన తెలిపారు. పార్లమెంటు సమావేశాల అనంతరం ఈ పది జాతీయ రహదారులను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ రహదారుల ప్రారంభోత్సవానికి గడ్కరీ రానున్నారని చెప్పారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం విషయమై కూడా గడ్కరీతో చర్చించామని, భూసేకరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 50 శాతం వ్యయాన్ని భరిస్తుందని అన్నారు. ఫ్లై ఓవర్ల కింద భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలని అన్నారు. అప్పుడే రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు.
ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తి కాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైఓవర్ కింది భాగం పూర్తి కాలేదని వెల్లడించారు. జనగాం - దుద్దెడ మార్గంలో రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేస్తే త్వరగా రోడ్డు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయల్లి నుండి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ తమకు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది నుంచి ఉత్పత్తి ప్రారంభం కానుందని చెప్పారు.

# వ్యవసాయ మార్కెట్లలో సామాన్యులకు ఇసుక విక్రయం

(మొదటి పేజీ తరువాయి)
2025-.26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకునే లక్ష్యాలు వాస్తవానికి దగ్గరగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. హైదరాబాద్ నగరంలో కాలుష్య కారకమైన పరిశ్రమలను అవుటర్ రింగ్ రోడ్డు దాటించాలని గతంలోనే నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఆ నిర్ణయాన్ని వేగవంతంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్యాబినెట్ సబ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను ఆయా శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు ప్రతినెల ప్రగతిని సమీక్షించాలని ఆదేశించారు. ఆ ప్రగతి వివరాలను ప్రతి మూడు నెలలకు క్యాబినెట్ సబ్ కమిటీకి వివరించాలని కూడా ఆదేశించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఈ నేపథ్యంలో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను విస్తృతంగా అన్వేషించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి, మంత్రుల వద్ద ఉన్న ప్రధాన అంశాలకు సంబంధించిన విషయాలపై శ్రద్ధ పెట్టి ఉన్నతాధికారులుఫాలోఅప్ చేసుకోవాలని, వాటిని క్యాబినెట్ ముందుకు తీసుకొచ్చేందుకు చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, మై న్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, రెవెన్యూ, ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ఎంఏ రిజ్వి, ట్రాన్స్‌పోర్టు కమిషనర్ సురేంద్రమోహన్, రిజిస్ట్రేషన్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఇండస్ట్రీస్ కమిషనర్ విష్ణువర్ధన్, హౌసింగ్ ఎండి గౌతం, కమర్షియల్ టాక్స్ కమిషనర్ హరిత తదితరులు పాల్గొన్నారు.

## హామీల్లో కోతలు.. రైతులపై వంచన ఒక్కటే రేవంత్‌కు తెలుసు

హైదరాబాద్:**మార్చి8(జర్నలిస్ట్ వార్త):** మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పి కోతలు కోసిన రేవంత్ రెడ్డి.. ఏడాదిన్నర పాలనలో మహిళలను చేసింది ఎడతెగని వంచనే అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు కోటీశ్వరులు కాదు.. అప్పులపాలయ్యే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది ఎడతెగని వేదనే. మహిళలను కోటీశ్వరులను కాదు, కనీసం లక్షాదికారులుగా చెయ్యని చేతగాని సర్కారు మీది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఏడాదిన్నర పాలనలో మహిళలకు ఏం చేసారని నేడు వేడుకలు నిర్వహిస్తున్నారు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏటా 20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారు. చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అన్నట్లుంది కాంగ్రెస్ తీరు. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన సమాధానం ప్రకారం, సుమారు రూ. 5 వేల కోట్ల వడ్డీ లేని రుణాల బకాయి ఉంది. బకాయిలే చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం, ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుంది? కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల మహిళలు కోటీశ్వరులు కాదు, అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు.

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)
మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్న ఆయనను శనివారం శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రలు కలిశారు. దాదాపు అరగంట సేపు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. మంత్రుల విజ్ఞప్తిపై అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు వరంగల్ కు రింగ్ రోడ్డు ఇస్తామని మంత్రి ఒప్పుకున్నారని చెప్పారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్టు చెప్పారు. వికారాబాద్ రైల్వేలైన్ పెండింగ్‌లో ఉందని, డోర్నకల్-భద్రాచలం రైల్వే లైన్ పెండింగ్ లో ఉందని చెప్పారు. నస్కల్-హసన్ పర్తి- చింతలపల్లి లైన్ గురించి అడిగామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ ను అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది తప్ప పని చేయలేదన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. బీజేపీ తరపున కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. వరంగల్ లో ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. రైల్వే డివిజన్ గా మార్చాలన్న అంశాన్నీ ప్రస్తావించామని ఆమె చెప్పారు. కాకతీయ టెక్స్టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. వరంగల్ ఎయిర్పోర్ట్ ,టెక్స్టైల్ ఇండస్ట్రీ మధ్య కావలసిన రైల్వే లైన్ పై పార్లమెంటు సమావేశాల్లో చర్చించనున్నట్టు కావ్య చెప్పారు.

# కెనాల్ లోకి దూసుకెళ్లిన కారు

- భర్త, ఇద్దరు చిన్నారులు మృతి
- భార్యను కాపాడిన స్థానికులు
- పర్వతగిరి మండలం కొంకపాక శివారు కెనాల్ వద్ద ఘటన
- మృతులు మేచిరాజుపల్లి గ్రామస్థులు













పర్వతగిరి/మార్చి 8(జర్నలిస్టు వార్త): అదుపుతప్పిన కారు కెనాల్ లోకి దూసుకెళ్లిన సంఘటన పర్వతగిరి మండలం కొంకపాక గ్రామ శివారులో చోటు చేసుకుంది. శనివారం పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సోమారపు ప్రవీణ్ కుమార్ (40) తన భార్య కృష్ణవేణి, కూతురు చైత్ర (5), కుమారుడు సాయి వర్ధన్ (2) లతో కలిసి హన్మకొండలోని రామ్ నగర్ లో నివాసం ఉంటున్నారు. ఎల్ఐసిలో డెవలప్మెంట్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. రెండవ శనివారం, ఆదివారం వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో స్వగ్రామం మేచరాజుపల్లికి కారులో బయలుదేరారు. మండలంలోని కొంకపాక గ్రామ శివారు వద్దకు వచ్చేసరికి చాతిలో నొప్పిగా ఉంది అంటూ భార్యకు చెప్పాడు. హనుమకొండలోని హాస్పిటల్ కి వెళ్దామని భార్య కృష్ణవేణి కారును వెనక్కి తిప్పుమన్నారు. దీంతో వెనక్కి తిరిగి హనుమకొండకు వెళుతున్న క్రమంలో చాతి నొప్పి తీవ్రం కావడంతో అదుపుతప్పిన కారు ప్రమాదవశాత్తూ పక్కనే ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ లోకి దూసుకెళ్లింది. గమనించిన స్థానికులు తాళ్ల సాయంతో భార్య కృష్ణవేణిని కాపాడగా, కాలువలో నీళ్లు ఎక్కువగా ఉండటంతో కారు నీళ్లలో మునిగిపోయింది. అందులో నుంచి బాబు సాయి వర్ధన్ అప్పటికే బయటికి తేలియాడుతూ కొట్టుకుపోతుండగా సమీపంలోని స్థానికులు బ్రిడ్జి వద్ద పట్టుకొని బాబుని పైకి లాగారు. అప్పటికే బాబు బాగా నీళ్లు తాగడంతో మృతి చెందాడు. కారు పూర్తిగా మునిగి ఆచూకీ తెలియకపోవడంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్ సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. నీటి ప్రవాహాన్ని అడ్డుకొని గాలింపు చేపట్టి, క్రేన్ సాయంతో కారును బయటకు తీశారు. కారులో విగత జీవులుగా మారిన ప్రవీణ్ కుమార్, పాప చైత్రల మృతదేహాలను బయటకు తీశారు. వారి మృత దేహాలను చూసి కుటుంబ సభ్యులు, బంధువులు వారిపై పడి బోరున విలపించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

### గతంలోనూ ఇక్కడే

కాలువలో కారు పడి ముగ్గురు మృతి చెందగా, గతంలోనూ ఇదే కాలువలో ఒక కారు పడి ముగ్గురు మృతి చెందారు. వరంగల్ నుంచి పర్వతగిరికి వస్తున్న కారు అదుపుతప్పి కెనాల్ లో పడడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరు మోటర్ కు బిగించిన పైప్ సాయంతో బయటకి వచ్చారు. తాజాగా జరిగిన సంఘటనలో అదే కెనాల్ లో నలుగురు పడి ముగ్గురు మృతి చెందడంతో పలువురు అప్పటి సంఘటనను గుర్తు చేసుకున్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

## -ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



రాయపర్తి/మార్చి8(జర్నలిస్ట్ వార్త):మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటొత్ హమ్యా నాయక్ అన్నారు.శనివారం ప్రపంచ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు ఊగా మునితను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా నాయకురాలు సమాజంలో మార్పు తీసుకువచ్చే శక్తిగా నిలుస్తారని. పాలకుర్తి నియోజకవర్గంలో మహిళల హక్కులను, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు మా నాయకత్వం అంకితభావంతో పని చేస్తుందని తెలిపారు.మహిళలు అన్ని రంగాలలో మగవారితో పాటు సమానంగా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర్ కళ్యాణ్, పెండ్లి మహేందర్ రెడ్డి,రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఎసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చెవ్వ కాశీనాథం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి సద్వినియోగం చేసుకోవాలి

## -ఫీల్డ్ అసిస్టెంట్ బైరెడ్డి రామిరెడ్డి



కల్లూరు/మార్చి8(జర్నలిస్ట్ వార్త):ఉపాధి హామీ పథకానికి సద్వినియోగం చేసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ బైరెడ్డి రామిరెడ్డి అన్నారు. శనివారం పేరువంచ గ్రామం పంచాయతీ లో ఉపాది హామీ పని ద్వారా మామిడి తోటల లో నీటి నిల్వా పనులు చేస్తున్నారు. ఈ సందర్భంగా అని ఫీల్డ్ అసిస్టెంట్ బైరెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ జాబు కార్డు కలిగి ఉండి ఉపాధి హామీ పనులకు వెళ్ళదల్సిన వారు తక్షణమే తమ యొక్క గ్రామపంచాయతీ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద 100 రోజులు పని దినాలు కల్పించుటకు పేరు నమోదు చేసుకోవాల్సిందిగా ఈ.జీ యస్ అధికారులు తెలియజేశారు. జాబు కార్డు లేని వారు కొత్తగా దరఖాస్తు చేసుకునేవారికీ ఈజీఎస్ అధికారులు త్వరలో వీలు కల్పిస్తారు అని తెలిపారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ జాబు కార్డు కలిగిన వారు పని దినాలు కోసం గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్ లని సంప్రదించండి తెలిపారు.

# పేదలందరికీ పక్కాఇళ్లు

## - వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు



పర్వతగిరి/మార్చి 8(జర్నలిస్ట్ వార్త): పేదలందరికీ పక్కాఇళ్లు నిర్మించి ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు అన్నారు. శనివారం పర్వతగిరి మండలం జమాల్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. ప్రాధాన్యత క్రమంలో పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి కొంతమంది మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల నాయకులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజి మార్గమే రాజా మార్గం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు





భూపాలపల్లి/మార్చి8(జర్నలిస్ట్ వార్త): రాజి మార్గమే రాజా మార్గం మని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ప్రసంగించారు. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎన్. రామచంద్ర రావు , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్ , ఉపాధ్యక్షులు ఎన్. విషువర్ధన్ రావు , ప్రధాన కార్యదర్శి శ్రీ బల్ల మహేందర్ , బెంచ్ మెంబర్లు లతీఫ్ , ఎస్. నాగరాజు , జి. రాజేందర్ , ఎం. సంధ్య , డిప్యూటీ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కే. అక్షయ , జి. ప్రియాంక , న్యాయవాదులు ఆనంద రావు , సుధారాణి, కే.కవిత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# ఎండలో తల్లిదండ్రుల నిరీక్షణ

## - విజిటింగ్ కు వస్తే తప్పని తిప్పలు





పర్వతగిరి/మార్చి 8(జర్నలిస్ట్ వార్త) మండలంలోని పలు పాఠశాల, హాస్టల్లల్లో చదువుతున్న విద్యార్థులను కలవడానికి వచ్చిన తల్లిదండ్రులకు తిప్పలు తప్పడం లేదు. శనివారం హాస్టల్ గేటు ముందు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను కలుసుకోవాలని ఎండలో గంటల సమయం పాటు నిరీక్షించారు. మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలతో పాటు జమల్ పురం గ్రామంలో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలు ఉన్నాయి. కాగా, ఆయా పాఠశాల/ కళాశాలలకు ప్రతినెల రెండవ శనివారం విద్యార్థుల తల్లిదండ్రులకు విజిటింగ్ సౌకర్యం కల్పించారు. తల్లిదండ్రులు వాళ్ల పిల్లలను కలిసి కొద్దిసేపు సమయం గడపవచ్చు. దీనికిగాను రెండు హాస్టల్లల్లో ఉన్న విద్యార్థులను కలవడానికి ఉమ్మడి జిల్లా నుంచి పలువురు తల్లిదండ్రులు ప్రతినెల రెండవ శనివారం తరలి వస్తుంటారు. కాగా, ఆపాఠశాలల్లో సమయానికి గేట్లు తెరవకపోవడంతో బయట ఎండలో విద్యార్థుల తల్లిదండ్రులు నిరీక్షించాల్సి వస్తుంది. ప్రస్తుతం ఎండలు విపరీతంగా పెరగడంతో తల్లిదండ్రులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రెండవ శనివారం సెలవు దినం అయినప్పటికీ పాఠశాలల యాజమాన్యం మధ్యాహ్నం తర్వాతే గేట్లు తెరుస్తున్నారు. ఉదయం నుంచి గేట్లు తెరిచి విద్యార్థులను కలిసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



రాయపర్తి/మార్చి8(జర్నలిస్ట్ వార్త):మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మినేని నారాయణ భార్య దేవకమ్మ అనారోగ్యంతో మరణించగా శనివారం వారి పార్థివా దేహానికి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

# బాధిత కుటుంబానికి నిత్యావసరాలు అందజేత



రాయపర్తి/మార్చి8(జర్నలిస్ట్ వార్త):మండలంలోని బురహన్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్తారపు రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పొరపాటు శ్రీనివాస్ రెడ్డి బాధత కుటుంబానికి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగారెడ్డి చే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,గొల్లపల్లి రమేష్, ముంజల రవీందర్, కిషన్, బాపు రెడ్డి, గొనె శ్రీనివాస్, జంగిలి నరేష్, బాలే కుమార్, దొమ్మటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.58116 విరాళం





సత్తుపల్లి/మార్చి8(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో నేడు ప్రతిష్ట జరుపుకొనున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి స్థానిక తుమ్మూరు రామారావు వీదికి చెందిన పగడాల రంగారావు శనివారం రూ.58116 విరాళం అందించారు. యాగశాల వద్ద 8వ రోజు చతుస్తనర్చన, బాలబోగ నివేదన, విశేష హెూమములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వైరుధ్యాన్ని ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవాలి

## -హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్



**భూపాలపల్లి/మార్చి8(జర్నలిస్ట్ వార్త):** వైరుధ్యాన్ని ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, విలువైన సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతిని కొనసాగించుకోవచ్చునని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ తెలిపారు. శనివారం కాళోజీ కళాక్షేత్రం హనుమకొండ లో జరిగిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ పై అవగాహన కార్యక్రమంలో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అంతకు ముందు తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైదరాబాద్ మెంబర్ సెక్రెటరీ సి.హెచ్. పంచాక్షరికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రసంగించారు. ఈ సందర్భంగా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ మాట్లాడుతూ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రంలో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలుంటుందని తెలిపారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లా, ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుందని అన్నారు. దీని ద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. సామూహిక మధ్యవర్తిత్వ కేంద్ర మధ్యవర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా పక్షపాత వైఖరి చూపించకుండా న్యాయబద్ధంగా, నిష్పక్షపాతంగా వివాదాలను పరిష్కరిస్తారని తెలిపారు.చిన్న చిన్న తగదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు.కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రంలో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాల పెద్దలు, అనుభవజ్ఞులు అధిక సంఖ్యలో ఆసక్తి చూపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, హనుమకొండ



జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు, మెంబర్ సెక్రెటరీ సి.హెచ్. పంచాక్షరి, వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి ములుగు, జనగాం, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, రాహుల్ శర్మ, డాక్టర్ టీఎస్ దివాకర, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామనాధ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి.జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణంలో భిన్నమార్పులు

## మార్చినెలలో చలితీవ్రత.. మంటలు పెట్టుకొని ఉపశమనం



**యాదాద్రి భువనగిరి,మార్చి8(జర్నలిస్ట్ వార్త):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ప్రజలు చలితో వణికిపోతున్నారు. ఉదయం, రాత్రి చలి వనికిస్తుండడంతో మంటలు కాగుతూ కనిపిస్తున్నారు. గత వారం రోజులుగా వాతావరణ మార్పులతో ఉష్ణోగ్రత తగ్గిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. దీంతో రాత్రి వేళలో ఇంటా బయట తిరగడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోయి. గ్రామాల్లో ఉదయం 8,9 గంటల వరకు చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చిరు వ్యాపారుల చలికి ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఎండాకాలంలో సైతం చలి మంటలకు కాచుకుంటూ ఉపశమనం పొందుతున్నారు. సాధారణంగా సెప్టెంబర్ నుంచి జనవరి నెలల మధ్య మంచు కురుస్తూ ఉంటుంది. సంక్రాంతి తర్వాత వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటాయి. కానీ దీనికి భిన్నంగా మార్చి నెలలోనూ కొన్ని ప్రాంతాల్లో మంచు దుప్పటి కప్పేస్తున్నది. శనివారం ఉదయం సూర్యాపేట జిల్లా చివ్వేంల మండల కేంద్ర శివారుతోపాటు, బీబీగూడెం, అక్కలదేవి గూడెం, సూర్యాపేట-ఖమ్మం రహదారి, హైదరాబాద్-ఖమ్మం రహదారిపై దట్టంగా మంచు కమ్మేసింది. రోడ్డుపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పలేదు. ఉదయం 8 గంటలు అయినా మంచు దుప్పటి వదలకపోవడంతో ఇదెక్కడి కాలమని, ఒక్కరోజులో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటుండటంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. కాగా, రాష్ట్రంలో విచిత్ర వాతావరణం నెలకొన్నది. ఉదయం 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల తర్వాత చలిగాలులు వీస్తున్నాయి. 11 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య అధిక ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

# కృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేద్దాం





ధర్మసాగర్/మార్చి8(జర్నలిస్ట్ వార్త): ఈనెల 18న పద్మశ్రీ అవార్డు గ్రహీత మరో అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయుటలో భాగంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో బొడ్డు శాంతి సాగర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో శనివారం మండల సమావేశం నిర్వహించడంజరిగింది ,

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ బొడ్డు దయాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు, మారపాక రవి ఎక్స్ జెడ్పిటిసి, స్టాండింగ్ కమిటీ చైర్మన్ జనగాం, గుర్రం యాదగిరి ఎక్స్ ఎంపీపీ, చాడ కుమార్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,రాజారపు యాదగిరి ఎక్స్ ఎం పి పి, గాదెపాక అయోధ్య ఎక్స్ ఎంపీపీ, కనకం రమేష్ టిపిసిసి రియల్ స్టేట్ కన్వీనర్, పాల్గొని మాట్లాడుతూ ఘనపూర్ నియోజకవర్గంలో ఉండు మాదిగ ప్రజాప్రతినిధులు, మాదిగ పత్రిక విలేకరులు,మాదిగ నాయకులు, కృష్ణ మాదిగ అభిమానులు ప్రతి ఒక్కరు సన్మాన కార్యక్రమానికి హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బొడ్డు ప్రభుదాస్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి హనుమకొండ జిల్లా, బైరపాక ప్రభాకర్ టిడిపి నియోజకవర్గ నాయకులు, మాచర్ల రవి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, పుట్ట నవీన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మంద ఆరోగ్యం మాజీ సర్పంచ్, గుర్రం శీను టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కమలేష్ బి ఆర్ ఎస్ యూత్ నాయకులు, గాజుల సది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బైరపాక బాలస్వామి బొడ్డు రమణాకర్ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకులు, బొడ్డు ప్రభుదేవ్, బొడ్డు విప్లవ్ కుమార్, బొడ్డు వంశీ,కొట్టే శంకర్ మండల నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో
# మహిళా సాధికారత సాధిద్దాం

### ప్రత్యేక అధికారి మాధవి




**ధర్మసాగర్/మార్చి8 (జర్నలిస్ట్ వార్త):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళా సాధికారత సాధిద్దాం అని కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి మాధవి అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో శనివారం విద్యార్థులతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాధవి మాట్లాడుతూ, నేటి సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారని ప్రభుత్వాలు కూడా మహిళలు అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉండే విధంగా చట్టాల రూపొందించి మహిళలకు రక్షణగా ఉన్నారని అన్నారు. నేటి సమాజంలో మహిళలపై అనేక సంఘటనలు జరుగుతున్నాయి ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావడం జరిగిందని మహిళలు ఆ చట్టాలను ఉపయోగించుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్టి లు సునీత, సుమలత పుణ్యవతి, సువర్ణ, స్వాతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# మోనిటరింగ్ కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే రాగమయి దయానంద్



సత్తుపల్లి/మార్చి8(జర్నలిస్టు వార్త): స్టేట్ లెవెల్ ఐ పవర్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ లో చైర్మన్ గా సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ శనివారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాలప్రకారం మోనిటరింగ్ కమిటీ లోముఖ్యమంత్రి తో కలిపి 24 మంది కమిటీ సభ్యులు ఉంటారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మన ఈ ఎన్నిక జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## రూ.9.03 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన -ఎమ్మెల్యే జీఎస్సార్











మొగుళ్లపల్లి/మార్చి8(జర్నలిస్ట్ వార్త): అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జీఎస్సార్అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ.9.03 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా ఉదయం మండలంలోని ఆకినపల్లి లో ఆకినపల్లి గ్రామం నుండి ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్దకోమటిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పర్లపల్లిలో సీసీ రోడ్లు,సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొట్లపల్లి నుండి పర్లపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. మెట్టుపల్లి గ్రామం నుండి పాతర్లపాడు గ్రామం వరకు బీటీ రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. నర్సింగాపూర్ నుండి వెంకటేశ్వర్లపల్లి వరకు బీటీ రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, బంగ్లాపల్లి లో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కాసులపాడు నుండి వేములపల్లి, పిడిసిల్ల నుండి పర్లపల్లి, మల్కలపల్లి నుండి కొర్కిశాల వరకు బీటీ రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. పిడిసిల్ల, మొగుళ్లపల్లి మండల కేంద్రంలో సీసీ రోడ్లు, మొగుళ్లపల్లి మండల కేంద్రంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్, రంగాపూర్ గ్రామంలో సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. పర్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యేకు మహిళలు బొట్టు పెట్టి, శాలువాలు కప్పి, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పర్లపల్లి నుండే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈరోజు పదిమందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని అన్నారు, బంగ్లాపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మండలంలోని ఎనిమిది గ్రామపంచాయతీల సెక్రటరీ లు ఆయా గ్రామాల్లో వంద శాతం పన్నులు వసూలు చేసినందుకు వారికి ఎమ్మెల్యే శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు జిల్లా నాయకులు, మండల గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గం కాంట్రాక్టర్ వైఖరికి
# నిరసనగా మత్స్యకారుల ఆందోళన



**భూపాలపల్లి/మార్చి8(జర్నలిస్ట్ వార్త):** గణప సముద్రం సరస్సు పాలకవర్గం, కాంట్రాక్టర్ వైఖరిని నిరసిస్తూ శనివారం సాయంత్రం మత్స్య కార్మికులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. శనివారం గణప సముద్రం సరస్సు సొసైటీ పరిధిలోని మత్స్య కార్మికులు దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాలకవర్గం కాంట్రాక్టర్లు ఒకటై తమ పొట్టగొట్టాలని చూస్తున్నారని చెరువులో గతంలో ఉన్న చేపలను కాంట్రాక్టర్ తమతో పట్టించి అతి తక్కువ ధరకు తరలించేందుకు కుట్ర జరుగుతుందని కార్మికులు ఆరోపించారు. కాంట్రాక్టర్ పాలకవర్గం కనుసనల్లో చెరువులో వేసిన చేప పిల్లలు ఎదగలేదని కేవలం ఏడు నెలల్లో చేపలు పట్టడం సాధ్యం కాదని గతంలో ఉన్న చేపలని వారు తరలించుకుపోయే ప్రయత్నం చేస్తున్నారని మత్స్య కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వరప్రసాదంగా ఉన్న గణపసముద్రం సరస్సును కాంట్రాక్టర్ కు ధారా దత్తం చేయాలని చూస్తున్నారని. దీంతో వందలాది మత్స్య కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఇప్పటికే 7 నెలలుగా చేపల వేటకు వెళ్లక తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం నిర్ణయంతో మత్స్య కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ లు స్పందించి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కార్మికులు విజ్ఞప్తి చేశారు.

# ఓడేడు మధ్య తాత్కాలిక రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ
- పోలీస్, పీఆర్ అధికారుల సహకారంతో రోడ్డు పునరుద్ధరణ పనులు.
-కొనసాగుతున్న రాకపోకలు
- ఎమ్మెల్యే జీఎస్సార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్న రెండు జిల్లాల ప్రజలు





టేకుమట్ల/మార్చి8(జర్నలిస్ట్ వార్త): భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి శివారు కలికోటపల్లి – పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ మధ్య ఉన్న మానేరు వాగులో ఉన్న తాత్కాలిక మట్టి రోడ్డును కొందరు వ్యక్తులు జెసిబి తో గుంతలు తీసి, రాకపోకలకు అంతరాయం ఏర్పాటు చేశారు. అటు పెద్దపల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు వారి ప్రయాణాలకు ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది. ఇట్టి విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పోలీసు, పీఆర్ అధికారులతో మాట్లాడి వారి సహకారంతో తాత్కాలిక మట్టి రోడ్డు పునరుద్ధరణ పనులను శనివారం పూర్తి చేయించారు. దీంతో, రెండు జిల్లాల మధ్య మానేరు వాగులో ప్రస్తుతం రాకపోకలు కొనసాగుతున్నాయి. దీంతో, రెండు జిల్లాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ మల్లేష్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# మానవ సృష్టికి మూల కారణం స్త్రీ

- మహిళలందరికీ మహిళ దినోత్సవం శుభాకాంక్షలు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




వర్ధన్నపేట/మార్చి 8(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని బాలవికాస ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేయించి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాలవికాస తరఫున కష్టపడుతూ తన కుమారున్ని ఆర్మీలోకి చేర్చి, దేశ పౌరునిగా తీర్చి దిద్దిన తల్లి సుగుణవ్వను మహిళా దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుందని చెప్పారు. కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనది అన్నారు. శక్తి స్వరూపిణి స్త్రీ, బహుకృత రూపిణి స్త్రీ, బహుముఖ ప్రజ్ఞాశాలి స్త్రీ, మానవ సృష్టికి మూలకారిణి స్త్రీ అంటూ ఎమ్మెల్యే మహిళా లోకాన్ని కొనియాడారు. తల్లి, తోబుట్టువు, భార్య, బిడ్డ ఇలా అనేక భిన్నరూపాలలో స్త్రీమూర్తి రూపాంతరం చెందుతూ అమూల్యమైన సేవలు అందించే త్యాగమూర్తి మహిళ అన్నారు. మహిళామణి లేని ఇల్లు దీపం లేని కోవెల వంటిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అన్నారు. స్త్రీలను గౌరవించే చోట శాంతి, సౌభాగ్యాలు విలసిల్లుతాయన్నారు. మానవ జాతికి మహిళ ఒక వరం, మహిళాభ్యుదయానికి చిత్తశుద్ధితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధుగా ఆదరణ పొందుతుందన్నారు. బాలవికాస సంస్థ నుంచి సుగున అవ్వ ఎలాగైతే కష్టపడి ఆమె కొడుకును ఆర్మీకి పంపించి, దేశ రక్షణకు కృషి చేసిందో మిగతావారు అదే ఆదర్శంతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట పాక్స్ చైర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆబ్బిడి రాజిరెడ్డి, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు మైస సురేష్, వరంగల్ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు తూళ్ల రవి, మాజీ కౌన్సిలర్ సమ్మెట సుధీర్ గౌడ్, సీనియర్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, ఎం.డి అఫ్జర్, పోశాల వెంకన్న గౌడ్, పాక సుజాత, బాలవికాస సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమం



ఖమ్మం/మార్చి8( జర్నలిస్ట్ వార్త):
ఖమ్మం జిల్లా కేంద్రంలో మహిళదినోత్సవం సందర్భంగా తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో వివిధ రంగాలలో శ్రమిస్తున్న మహిళలకు పారిశుద్ధ కార్మిక మహిళలకు ఖమ్మం పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ హాడ్ హాక్ కమిటి సభ్యులు కేతినేని హరిష్ చంద్ర ఆధ్వర్యంలో శనివారం పారిశుద్ధ కార్మికులకు ఘన సన్మాన కార్యక్రమం జరిగింది, ఈ సన్మానానికి ఖమ్మం పార్లమెంట్ మాజి మహిళా కార్యదర్శి కామ అనిత, సూర్యదేవర నాగమణి, స్వహస్తాలతో శాలువా కప్పి స్వీట్లు పంచి సన్మానించారు, ఈ కార్యక్రమంలో చంద్ర రవికుమార్, కర్నాటి సీతారాములు, చింతనిప్పు నాగేశ్వరరావు, నాగండ్ల లక్ష్మణ్, కన్నేటి పృథ్వీ, రాము, రమేష్, సత్తుపల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు నారపోగు ప్రసాద్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

### - సదవకాశాన్ని యువతులు సద్వినియోగం చేసుకోవాలి
### - జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు



హనుమకొండ/మార్చి 8(జర్నలిస్ట్ వార్త): వరంగల్ పశ్చిమ నియోజవర్గ పరిధిలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మహెూత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శనివారం వారు తెలిపిన వివరాల ప్రకారం నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సదవకాశాన్ని నియోజకవర్గ పరిధిలోని చదువుకున్న యువతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 23వ, తేదీ ఉదయం 10 గంటలకు వాగ్దేవి కాలేజ్ ఆడిటోరియంలో నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి జాబ్ మేళా పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు, కుమార్తె డాక్టర్ నాయిని గోదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ గా ప్రమోషన్ పొందిన సుబ్బారావు

### - ఘనం గా సన్మానించిన స్థానిక వాసులు



సత్తుపల్లి/మార్చి8(జర్నలిస్ట్ వార్త):
అందరి తలలో నాలుక లా వ్యవహరించే సుబ్బారావు హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా ప్రమోషన్ వచ్చే సందర్భంగా శనివారం వారి ఇంటి వద్ద ఆపుణ్య దంపతులను స్థానికులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాలకొల్లు శ్రీనివాస్ ,బెల్లంకొండ రాము, మరికంటి సత్యనారాయణ, గుండాల కృష్ణయ్య, జీకే గారు, నాగేశ్వరరావు, పాలకొల్లు రాధాకృష్ణన్, పంతంగి నరసింహారావు, చింతల సత్యనారాయణ, తెలగర పాపారావు, టోపీ శ్రీను, సత్తెనపల్లి యోగానందము తదితరులు ఉన్నారు

# విజయవంతమైన లోక్ ఆదాలత్ 370 కేసులు పరిష్కారం

### - జడ్జి మౌనిక




బోథ్/మార్చి8(జర్నలిస్ట్ వార్త): ఆదిలాబాద్ జిల్లా బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో సుమారు 370 కేసులు పరిష్కరించినట్టు బోథ్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల నుండి పరిష్కారం కానీ కేసులను ఒక్క రోజులోనే రాజీ మార్గం ద్వారా పరిష్కారించమన్నారు. కక్షిదారుల సమయం డబ్బు ఆధా ఆవుతుందని తెలిపారు. సిసి కేసులలో 22 ఓఎస్ 1 ఎంసి 1 డివిసి 1ఎక్సజ్ 15 సిసి అడ్మిషన్ 31 ఎస్టిసి 299 మొత్తం 370 బ్యాంకు ఆదాలత్ లో బోథ్ ఎస్బిఐ బ్యాంకు వారి ద్వారా 4 కేసులలో 577000 రూపాయలు రికవరీ ఐనట్టు తెలిపారు ఈకార్యక్రమంలో పిపి శ్రీధర్ ఏజిపి పంద్రం శంకర్ బార్ అధ్యక్షులు వామన్ రావ్ దేశ్ పాండే అంగద్ కేంద్రే సుభాష్ మోహన్ రావ్ రూపేందర్ సింగ్ హరీష్ విజయ్ జమీర్ దమ్మాపాల్ పోలీసు,బ్యాంకు అధికారులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలి

### -ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్







కల్లూరు/మార్చి8(జర్నలిస్ట్ వార్త):మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం కల్లూరు మండలం మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్హాజరైనారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయం సమృద్ధి సాధించిన సమాజం అభివృద్ధి చెందుతుంది, మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, మహిళల స్వయం సాధికారత దిశగా సమాజం పునరంకితం కావాలని కోరుకుంటూ మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపుమర్తి చందర్రావు. ఎమ్మెల్యే కి మెమెంటోను బహుకరిచి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఐ.సీ.డి.యస్ సీ.డీ. పి.వో నిర్మల జ్యోతి,ఎంపీడీఓ చంద్రశేఖర్,బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,మాధవి హాస్పిటల్ డాక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి లో మహిళా దినోత్సవ వేడుకలు

### -మహిళాలను ఘనం గా సత్కరించిన యాజమాన్యం.






సత్తుపల్లి/మార్చి8(జర్నలిస్ట్ వార్త):
సత్తుపల్లిలో విశ్వశాంతి విద్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో
సత్కరించారు. స్వీట్లు అందజేశారు. కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా టీచర్లకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒకప్పుడు మహిళల హక్కుల కోసం జరిగిన ఉద్యమ స్ఫూర్తికి చిహ్నంగా 1975 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో పురుషులకంటే దీటుగా రాణించడం అభినందనీయమన్నారు. సమాజ పురోగతిలో స్త్రీ పాత్ర అనిర్వచనీయం అన్నారు. దేశ చరిత్రలో రాజ్యాలను ఏలిన రాణి రుద్రమ మొదలుకొని, భారతదేశ తొలి ప్రధాని ఇందిరా గాంధీ, అంతరిక్షంలో అడుగుపెట్టిన భారత తొలి మహిళ కల్పనా చావ్లా, భారత్ లో మహిళా విద్యకు పాల్పడిన మొదటి మహిళ సావిత్రిబాయి పూలే ఇలా ఎందరో మహిళలు మనకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని, సమాజానికి తన వంతు కృషి చేశారని కొనియాడారు.

# సామాజిక వర్గ మధ్యవర్తిత్వంతో వైరుధ్యాలను పరిష్కరించుకోవచ్చు

### - తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్




### - హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రారంభోత్సవం
### - కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె. లక్ష్మణ్



**హనుమకొండ/మార్చి 8(జర్నలిస్ట్ వార్త):**
సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా సమూహాల మధ్య ఏర్పడ్డ విభేదాలు, వైరుధ్యాలను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని, శాంతిని కొనసాగించుకోవచ్చునని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్, రెండు జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు రమేష్ బాబు, విబి నిర్మలా గీతాంబ, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గ మధ్యవర్తిత్వ చట్టంపై రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ప్రసంగిస్తూ చిన్న చిన్న తగదాలకు కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు. పూర్వపు రోజులలో సామాజిక వర్గ పెద్దల సమక్షంలోనే సమూహాల మధ్య నెలకొన్న విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించుకునే వారని పేర్కొన్నారు. సమాజంలో చిన్నచిన్న సమస్యలు తలెత్తిన కోర్టులను, పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారని, అలాంటివి కింది స్థాయిలోనే పరిష్కరించుకుంటే మేలు అని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో కేసులను, తగాదాలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలోని మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా సామాజిక వర్గ మధ్యవర్తిత్వం ద్వారా వైరుధ్యాల పరిష్కారానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. తమ చుట్టూ ఉన్న సమూహాలలో నెలకొనే విభేదాలు, వైరుధ్యాలను పరిష్కరించేందుకు ఔత్సాహికులు సామాజిక వర్గ మధ్యవర్తిత్వం వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ముందుకు రావాలన్నారు. తేదీ 8.3.2025 శనివారం రోజున కాళోజీ కళాక్షేత్రం హనుమకొండ లో జరిగిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ పై అవగాహన కార్యక్రమంలో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ హాజరై మాట్లాడుతూ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలుంటుంది. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో ప్రతి గ్రామాలలో అమలు చేయబడుతుంది. దీనిద్వారా ప్రజలకు మేలు కలుగుతుందని ఆశిస్తున్నాం. సామూహిక మధ్యవర్తిత్వ కేంద్ర మధ్యవర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా పక్షపాత వైఖరి చూపించకుండా న్యాయబద్ధంగా వివాదాలను పరిష్కరిస్తారని తెలిపారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రంలో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాల పెద్దలు, అనుభవస్తులు అధిక సంఖ్యలో ఇంట్రస్ట్ చూపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు, మెంబర్ సెక్రెటరీ సి.హెచ్. పంచాక్షరి, వరంగల్, హనుమకొండ, ములుగు, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, డాక్టర్ దివాకర టియస్, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామనాథ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి.జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద సారు సమయానికి రారు

# మా సమస్యలు పట్టించుకోరు

బోథ్ /మార్చి8(జర్నలిస్ట్ వార్త): పెద్ద సారు సమయానికి రారు మా సమస్యలు పట్టించుకోరుఅంటూ శనివారం బోథ్ మండలం లోని ధన్నూర్ జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలోని విద్యార్థులు క్లాస్ రూమ్ బయటే కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న సమస్యలు ఎవరికన్నా చెప్పుదామంటే టీసీ ఇచ్చేస్తాం హాల్ టికెట్ ఇవ్వమంటూ ఉపాధ్యాయులు బెదిరిస్తున్నారని ఆరోపిస్తున్న విద్యార్థులు.సాయంత్రం స్టడీ అవర్ లో కొంతమంది తాగి వచ్చి హరస్ మెంట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పదవ తరగతి విద్యార్థినులు హెడ్ మాస్టర్ సమయానికి రావడం లేదని మా సమస్యలు ఎవరికీ చెప్పుకోవాలో అర్థం అవ్వడం లేదంటూ క్లాస్ రూమ్ బయటే కూర్చున్న నిరసన తెలిపారు. గ్రామ పెద్దలు,గ్రామస్థులు నచ్చజెప్పిన వినకుండా విద్యార్థిలు తమ సమాశ్యాలు పరిస్కారం ఐవరకు క్లాస్ కువెళ్ళమని బయటే కూర్చున్నారు.




కచ్చితంగా హెడ్ మాస్టర్ ప్రతీ రోజు సమయానికి వచ్చి మాకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు. తమకు పరీక్షల సమయం దగ్గర పడిన తమను పట్టించుకోవడం లేదని ఇలా సమస్యలతో పరీక్షలకు ఎలా సన్నద్ధం అవ్వాలని తమగోడు వెళ్ళాబొచ్చుకొన్నారు. ఈ ప్పటికైనా ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు ద్రుష్టి సారించి తమ సమస్యలకు పరిష్కారం చూపాలని వేడుకొంటుంనారు.

# మహిళ హక్కుల సాధనకు ఉద్యమించాలి

## -రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న

**బోథ్/మార్చి8(జర్నలిస్ట్ వార్త):** మహిళ హక్కుల సాధనకు ఉద్యమించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోథ్ మండలంలోని ధన్నూర్ (బి ) గ్రామములో రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న, మహిళలతో కలిసి అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ

అంతర్జాతీయ మహిళ దినోత్సవ స్ఫూర్తితో మహిళ హక్కుల సాధనకై, స్త్రీ పురుష సమానత్వం కోసం, దోపిడీ అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమించవలసిన అవసరం




ఉందన్నారు.

మహిళలు ఈ రోజులలో మహిళ యొక్క ఆలోచనని కుటుంబం చుట్టుతానే కేంద్రకృతమై ఉందని. తల్లిదండ్రులు, తోబుట్టువులు, పెళ్లి అయినంక భర్త, అత్తింటి వాళ్ళు, పిల్లలు ఒత్తిడితో కూడిన జీవనవిధానంలో ఒడిదుడుకులతో కూడిన సంసారాన్ని నెట్టుకోస్తున్న దృశ్యాలు కళ్ళ ముందే కనిపిస్తున్నాయన్నారు. దేశాలు రాష్ట్రాలలో, మారుమూల గ్రామీణ ప్రాంతంలో మహిళలపై హత్యలు, హత్యాచారాలు, మానభంగాలు, మహిళలపై హింస పెరిగుతూనే ఉందని గుర్తు చేశారు.ఆధునిక సమాజంలో సమానత్వాన్ని తీసుకురావడానికి సామజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మహిళ సాధికారత సాదించాల్సిన అవసరం ఉంది. పరిపాలన స్థాయి నుండి నిర్ణయాధికారం మహిళల చేతిలో ఉండడం లేదని తెలిపారు.ఆకాశంలో సగభాగం, భూ భాగంలో సగభాగమైన మహిళలకి భూమిపై హక్కులేనటువంటి పరిస్థితి ఉంది.అన్ని రంగాల్లో మహిళలు సమగ్రాభివృద్ధి జరిగినప్పుడే ఈ సమాజంలో గుణాత్మక మార్పు సాధ్యమౌతుందని అయన అన్నారు.ఈ కార్యక్రమంల్లో మహిమనులు గంగమ్మ, లక్ష్మి, సుజాత, అనిత,అనసూయ, నర్సమ్మ, సాయవ్వ, రాధా, రమ, సవిత తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్

### - మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ జిల్లా కలెక్టర్

**హనుమకొండ/మార్చి8(జర్నలిస్ట్ వార్త):** బాలసముద్రం లోని కాళోజీ కళాక్షేత్రంలో జాతీయ లోక్ అదాలత్, సామాజిక వర్గం మధ్యవర్తిత్వ కేంద్ర ప్రారంభోత్సవానికి విచ్చేశారు. శనివారం వరంగల్ జిల్లాకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ ను ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు.



## మహిళలకు సమాజ స్థానం కల్పించిన

# మహనీయుడు ఎన్టీఆర్

**ఖమ్మం/మార్చి8(జర్నలిస్ట్ వార్త):** మహిళలకు సమాజ స్థానం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలుగు మహిళ నాయకురాలు రంగిశెట్టి మంగమ్మ తాడిశెట్టి స్వాతి లు అన్నారు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఖమ్మం నగరంలోని దానవాయిగూడెంలో తెలుగు మహిళా నాయకురాల ఆధ్వర్యంలో కాలనీలో మహిళల ను పెద్ద ఎత్తున సమావేశపరిచి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ మిఠాయి పంపిణి చేశారు. అనంతరం వివిధ రంగాలలో కృషి చేసిన 12 మంది మహిళలని శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూమహిళలంటే దేశానికి రాష్ట్రానికి పరిపాలించే సభ్యుల స్థాయి ఎదగాలని కోరుకుంటూ మన భారతదేశంలో ఉన్నటువంటి మహిళ సోదరీమణులందరూ,మన రెండు తెలుగు



రాష్ట్రాలలో ఉన్న మన ఇంటి ఆడపడుచులు సాధికారతే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రజా ప్రభుత్వంలో ప్రతి మహిళ సామాజిక, ఆర్థిక పురోగతిని సాధించి రెండు రాష్ట్రాల ఖ్యాతిని విశ్వవ్యాపితం చేయాలని ఆకాంక్షిస్తూ అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షతెలిపారు.ఈ కార్యక్రమంలోటిడిపి తెలుగు మహిళ నాయకురాలు బొంతు విజయ లక్ష్మి,సిహెచ్ అరుణ .నాగలక్ష్మి . కిలారు ఉమాదేవి .హారిక . లత. రత్నం రామ తార , తెలుగు మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు మహిళలు పాల్గొన్నారు.



## వేదంలో మహిళా దినోత్సవ వేడుకలు

బోథ్/మర్చి8(జర్నలిస్ట్ వార్త):వేదంపాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా మహిళా కానిస్టేబుల్స్ లైలా జయశ్రీ ని ఆహ్వానించి వారికీ బహుమతులు అందజేసి, శాలువాలతో సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పచ్చిపాలా సంతోష్ మహిళల యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. విద్యార్థులు మహిళ దినోత్సవం గురించి ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులు ఇశ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోండి

హైదరాబాద్,**మార్చి8(జర్నలిస్ట్ వార్త):** లాంఛనంగా గుర్తింపు కోసం, ఎబిపిఎంజెఎవై ప్రయోజనాల కోసం ఇశ్రమ్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవలసిందిగా గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులకు తాను విజ్ఞప్తి చేసినట్లు కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వశాఖ శనివారం తెలియజేసింది. గిగ్, ప్లాట్‌ఫామ్ ఆర్థికవ్యవస్థ విస్తరిస్తోందని, రైడ్‌షేరింగ్, పంపిణీ, లాజిస్టిక్స్, వృత్తిగత సేవలు వంటి రంగాల్లో కొత్త ఉద్యోగాలను ఆఫర్ చేస్తోందని కార్మిక మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.భారత్‌లో గిగ్ ఆర్థికవ్యవస్థ 202425లో ఒక కోటి మందికిపైగా కార్మికులకు ఉపాధి కల్పిస్తుందని, అది 202930 నాటికి 2.35 కోట్లకు చేరుతుందని నీతి ఆయోగ్ జోస్యం చెప్పింది. దేశ ఆర్థిక వ్యవస్థలో గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల తోడ్పాటును గుర్తిస్తూ 202526 కేంద్ర బడ్జెట్‌లో ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఎబిపిఎంజెఎవై) కింద ఆరోగ్య బీమా సౌకర్యం, గుర్తింపు కార్డుల జారీ, ఇశ్రమ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ కార్మికుల పేర్ల నమోదు కోసం నిబంధనలను ప్రకటించడమైంది.

# బ్లాస్టింగ్ బొగ్గు దుమ్ము,ధూళి

**సత్తుపల్లి/మర్చి8(జర్నలిస్ట్ వార్త):** మీరు చూస్తుంది నిజమే అది నార్త్ అమెరికాలో కాదు మన సత్తుపల్లిలో. టోర్నడో తుఫాన్ తరహాలో సుడిగాలి తలపిస్తున్న దృశ్యం సింగరేణి లో కనిపించింది. స్థానిక ఎన్టీఆర్ నగర్ నుంచి రేజర్ల వెళ్లే రహదారిలో జేవియర్ ఓసి లో బాంబ్ బ్లాస్టింగ్ చేస్తుంటారు ఆసమయంలో బొగ్గు, మసి, దుమ్ము, ధూళి, గాలిలో ఎగిసి పడిన దృశ్యాలు. ప్రతిరోజు సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో సింగరేణి వారు బ్లాస్టింగ్ చేస్తుంటారు. ఆసమయంలో ఈ విధంగా దుమ్ము, ధూళి ఎగిసిపడి సత్తుపల్లిపట్టణం,చుట్టుపక్కల ప్రాంతాలు మొత్తాన్ని కమ్మేస్తుంది ఈ దుమ్ము, ధూళి వలన శ్వాసకోస వ్యాధులు ఇంకా అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్త అవకాశం ఉంది చూస్తుంటేనే ఎంత భయంకరంగా బొగ్గు దుమ్ముదులి ఎగిసిపడుతుందో. అదేవిధంగా ఈ



బ్లాస్టింగ్ సమయంలో సత్తుపల్లి చుట్టుపక్కల ప్రాంతాలు భూకంపం వచ్చిన విధంగా భూమి కంపించడం సదా మామూలే. బ్లాస్టింగ్ సమయం లో చూసినట్లయితే అమెరికాలో వచ్చే టోర్నడో తుఫాను వలే ఇక్కడి బ్లాస్టింగ్ సమయంలో బొగ్గు దుమ్ము ధూళి తూఫాన్ వలె కనిపిస్తుంది. దుమ్ముదులి వల్ల ఏర్పడే సమస్యలకు పరిష్కార దిశగా అధికారులు కృషి చేయాలని ప్రజలు కొడుతున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు/మార్చి8(జర్నలిస్ట్ వార్త):** మండలం పరిధిలో ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కోట శ్రీనివాసరావు మాతృమూర్తి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులనుశనివారం పరామర్శించారు.జెట్టి శంకర్ పిత్రుమూర్తి



ఇటీవన అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నల్లగట్ల వెంకటేశ్వరరావు,బీరవెల్లి వీరయ్య, బీరవెల్లి వీరప్ప ,మోహన్ రావు, నరసింహారావు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారితోపాటు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్, మాజీ ఎంపీపీ రఘు ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోట్రు కిరణ్, గ్రామశాఖ అధ్యక్షులు కొమ్మినేని నరసింహారావు, మాజీ సర్పంచ్ సింగిశాల ప్రసాద్,పుసులూరి శ్రీనివాసరావు, కొంగల లేహం,పోట్రు రామకృష్ణ, కాకర్ల రామకృష్ణ, , నల్లగట్ల ప్రకాశం తదితరులున్నారు.

## జోహార్ లాల్ కి నివాళిఅర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**వైరా/మార్చి8(జర్నలిస్ట్ వార్త):** వైరా బిఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ సోదరుడు బానోత్ జోహార్ లాల్ హైదరాబాదులో యాక్సిడెంట్ లో మృతి చెందాగా శనివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జోహార్ లాల్ పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ పాలెం మండలం వీర్లపూడి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన డీఎస్పీ జవహర్ లాల్ కు ప్రముఖులు నివాళ్లు అర్పించారు.

# 10తేదీన విడిసి ఎన్నికలు

**బోథ్ /మార్చి8(జర్నలిస్ట్ వార్త):** 10తేదీన సోమవారం విడిసి ఎన్నికలు జరుగుతాయి అని విడిసి ఎన్నికల హడక్ కమిటీ సభ్యులు పుంద్రు దివాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 10తేది సోమవారం షాధిఖన లో ఉదయం 10 గంటల నుండి ఎన్నికల కార్యక్రమం మొదలు అవుతాయి అని ఉదయం 10 గంటల నుండి 11 వరకు నామినేషన్ స్వీకరణ మరియు 11 నుండి 12 వరకు నామినేషన్ ఉప సంహరణ మధ్యాహ్నం 1-30 నుండి 3 గంటల వరకు పోలింగ్ 3-30 గంటలకు కౌంటింగ్.. కౌటింగ్ తర్వాత పలితాలు, ప్రమాణ స్వీకారం, పాత కమిటీ వారు కొత్త కమిటీ కి బాధ్యతలు అప్పగించడం జరుగుతుంది అని తెలిపారు. కుల సంఘం సభ్యులు నుండి ప్రతిపాదించిన ఇద్దరి సభ్యులు వారి ఆధార్ కార్డ్ లు తీసుకొని రావాలి అని, నామినేషన్ వేసే వారు పాస్ ఫోటో, నామినేషన్ ఫీజు 500 చెల్లించాలి అని అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి పదవులకు నామినేషన్ తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో హాడక్ కమిటీ సభ్యులు రావుల గణపతి,మల్లెపూల శివారెడ్డి,షేక్ అబుద్,మాసం అనిల్ కుమార్ పాల్గొన్నారు .